ఈనాడు
epaper.eenadu.net

# ప్రపంచస్థాయి అకౌంటింగ్ సంస్థలను సృష్టించాలి


ఎన్వీఎస్ రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: భారతీయ నగరాలను గ్లోబల్ అకౌంట్స్ ప్రాసెసింగ్ హబ్‌లుగా మార్చాలని హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి చార్టర్డ్ అకౌంటెంట్స్(సీఏ)కు సూచించారు. సీఏ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అన్ని వృత్తుల్లో కృత్రిమమేధ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్‌తో మార్పులు వస్తున్నాయని.. డిజిటల్ టెక్నాలజీ అందిపుచ్చుకుని దేశాన్ని గ్లోబల్ అకౌంట్స్ హబ్‌గా మార్చాలన్నారు. నైతికత, నిబద్ధత, ఆవిష్కరణలతో భారత ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జె.స్నేహజ, సీఏ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు దేవరాజరెడ్డి, విజయ్‌కుమార్, లక్ష్మీరెడ్డి మాట్లాడారు.

Date : 07/07/2024 EditionName : GREATER HYDERABAD PageNo :